# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 4 | సంచిక: 152 | పేజీలు: 6 | వెల: రూ.3/- | గురువారం 10 సెప్టెంబర్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# దేశవ్యాప్తంగా రైల్వే మల్టీ ట్రాకింగ్

- 10 వేల కోట్లతో రైల్వే కారిడార్
- తెలుగు రాష్ట్రాలకు భారీ ప్రయోజనం
- 4,790 గ్రామాలకు రవాణా సదుపాయాలు
- పెరగనున్న రైళ్ల రాకపోకల సామర్థ్యం
- రైల్వేపై కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు
- మీడియాకు వెల్లడించిన అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం)**

రైల్వే వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు రాష్ట్రాల్లోని రద్దీ మార్గాలతో సహా దేశవ్యాప్తంగా పలు మల్టీ ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. ఈ వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. కేబినెట్ నిర్ణయం ప్రకారం, తెలంగాణలోని ఘట్‌కేసర్–కాజీపేట సెక్షన్‌లో నాలుగో లైను నిర్మాణానికి ఆమోదం లభించింది. 110 కిలోమీటర్ల ఈ ప్రాజెక్టుకు రూ. 2,419 కోట్లు అవుతుందని అంచనా ఉంది. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ మీదుగా సాగే అరక్కోణం–రేణిగుంట మార్గంలో 3వ, 4వ లైన్ల నిర్మాణానికి ..మిగతా 2లో



## కుట్రలు చేసిన వారిని, అమలు చేసిన వారిని
# దోషులుగా నిలబెడతాం

### బిఆర్‌ఎస్ సభ్యులను ఉన్మాదులుగా తయారు చేసిన కేసీఆర్



- ఫామ్‌హౌస్‌లో భేటీ మొదలుకుని వరుస ఘటనలపై విచారణ
- దళితులు నడిచిన నేలను శుద్ధి చేసిన బిఆర్‌ఎస్
- బిఆర్‌ఎస్ నేతలు అంటరానితనాన్ని కొనసాగించడం దురదృష్టకరం
- కేసీఆర్ స్వయంగా స్పీకర్‌తో మాట్లాడి క్షమాపణలు చెబుతారని భావించాం
- అంటరానితనం ఘటనపై విచారణ అధికారిగా విజయ్: రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం)**

అసెంబ్లీ స్పీకర్‌ను దూషించిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. స్పీకర్‌పై మాటల దాడికి పాల్పడటం పార్లమెంట్, ముంబయి, పుల్వామా దాడులతో సమానమని వ్యాఖ్యానించారు. ప్రజాసమస్యలపై చర్చ జరగ కుండా అడ్డుకునేందుకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కుట్రకు తెరతీశారని ఆరోపించారు. శాసనసభలో బుధవారం మాట్లాడిన సీఎం స్పీకర్ స్థానాన్ని, ఆయన తల్లిని అవమానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. స్పీకర్‌ను దూషించిన ఘటనను సభ్యులంతా ముక్తకంఠంతో ఖండించారని తెలిపారు. ఇలాంటి ఘటన తర్వాత కేసీఆర్ స్వయంగా స్పీకర్‌తో మాట్లాడి క్షమాపణలు చెబుతారని ప్రజాస్వామ్య వాదులు భావించారని అన్నారు. కానీ కేసీఆర్ అలా చేయలేదని విమర్శిం చారు. ప్రజాసమస్యలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవం త్‌రెడ్డి తెలిపారు. ఈ సమస్యలు చర్చకు వస్తే తమ గుట్టు రట్టవుతుందనే భయంతోనే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ కుట్రకు తెరతీశారని ఆరోపిం చారు. బీఆర్‌ఎస్ సభ్యులను ఉసిగొలిపి సభకు పంపించారని మండిపడ్డారు. ఎక్కడైతే ఈ కుట్రకు తెరలేచిందని ఆరోపించారో అదే ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి డప్పులు వాయించేందుకు ప్రయత్నిస్తే అక్కడ శుద్ధీకరణ చేశారని రేవంత్ అన్నారు. ఉత్తరాఖండ్‌లో ఖర్గే నిరసనలో పాల్గొన్న మైదానాన్ని శ్రీరామసేన శుద్ధీకరణ చేసిందని గుర్తుచేశారు. ఇలాంటి దురదృష్టకర ఘటన తెలంగాణలోనూ చోటు చేసుకుందని ..మిగతా 2లో

# బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్




- కేటీఆర్, హరీశ్‌రావుతో సహా 22 మందిపై వేటు
- సభ్యుల సస్పెన్షన్‌కు మంత్రి శ్రీధర్‌బాబు సిఫారసు
- సస్పెన్షన్ వేటుకు స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆమోదం
- సెషన్ మొత్తం సస్పెండ్ చేసిన శాసనసభ స్పీకర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం)**

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలపై శాసనసభలో సస్పెన్షన్ వేటు పడింది. దీంతో ఈ సమావేశాలకు మొత్తంగా బీఆర్?ఎస్ ఎమ్మెల్యేలు దూరంగా ఉండనున్నారు. శాసనసభ సజావుగా కొనసాగకుండా అడ్డుకుంటున్న బీఆర్?ఎస్? సభ్యుల సస్పెన్షన్‌కు శ్రీధర్‌బాబు సిఫారసు చేయగా, స్పీకర్? అనుమతిస్తూ వేటు వేశారు. శాసనసభ నుంచి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, అనిల్ జాదవ్, కౌశిక్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, కోవా లక్ష్మి, మాణిక్‌రావు, చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేశ్, విజేయుడు, కె.సంజయ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, కేపీ వివేకానందలపై సస్పెన్షన్ వేటు పడింది. మూడో రోజు సభ ప్రారంభమైన వెంటనే 'వి వాంట్ జస్టిస్' అంటూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు శాసన సభా కార్యకలాపాలకు అడ్డు తగిలారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సభా కార్యకలాపాలకు ఆటంకం కలిగించారు. దీంతో వారిని సభ నుంచి సస్పెండ్ చేయాలని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదించారు. దీంతో స్పీకర్ సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం స్పీకర్‌ను కలిసేందుకు వెళ్లిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను మార్షల్స్ అడ్డుకున్నారు. భాపతికి చేయాల్సిన అవమానాలన్నీ బీఆర్‌ఎస్ నేతలు చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. అవమానాలు ..మిగతా 2లో



# గవర్నరుకు బీఆర్‌ఎస్ నేతల ఫిర్యాదు

### దాడికి సంబంధించిన ఆధారాలు చూపాం : కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం)**

లోకభవన్‌లో గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లాను బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు కలిశారు. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల అనుచిత ప్రవర్తనపై, శాంతిభద్రతలు, ఇతర అంశాలపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల గురించి కూడా గవర్నర్‌కు వివరంగా తెలిపామని కేటీఆర్ తెలిపారు. వంద రోజుల్లోనే అన్ని హామీలు అమలు చేస్తామని అరచేతిలో స్వర్గం చూపారని, కానీ ప్రభుత్వంలోకి వచ్చి వెయ్యి రోజులైనా హామీలు అమలు చేయలేదని కేటీఆర్ ఆరోపించారు. రైతుబంధు కింద గతంలో రూ.73 వేల కోట్లు ఇస్తే.. ఇప్పుడు యూరియా ఇవ్వట్లేదని తెలిపామని, రైతు బీమా ఎగ్గొట్టి రైతులకు ధీమా ..మిగతా 2లో

# బీఆర్‌ఎస్ శుద్ధీకరణపై గవర్నర్‌కు ఫిర్యాదు

### గవర్నర్‌ను కలిసిన వారిలో పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం)**

లోకభేవన్‌లో గవర్నర్ శివ్‌కుమార్ శుక్లాను పలువురు మంత్రులు కలిశారు. బీఆర్‌ఎస్ నాయకులు చేసిన శుద్ధీకరణపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. అసెంబ్లీ తొలిరోజు లోపలికి ప్రవేశించే సమయంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వ్యవహరించిన తీరు. స్పీకర్‌ను అవమానపర్చేవిధంగా మాట్లాడిన తీరును మంత్రులు గవర్నర్‌కు వివరించారు. గవర్నర్‌ను కలిసిన వారిలో ఉ పముఖ్యమంత్రి భట్టి, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ ఉన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ దొర అహంకారంతో వ్యవహరిస్తోందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విమర్శించారు. శాసనసభ స్పీకర్, అతని తల్లిని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు ..మిగతా 2లో



# స్పష్టమైన అజెండా తర్వాతే సభకు వస్తాం...

### బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం)**

బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో అసెంబ్లీలో దుమారం రేగింది. సభలోలేని సభ్యులను సస్పెండ్ చేయడం బాధాకరమని అన్నారు. సభ ఉల్లంఘన జరిగినప్పుడు బీజేపీ శాసనసభపక్ష నేతగా కొన్ని అంశాలను ప్రస్తావించాల్సిన అవసరం ఉందని అసెంబ్లీలో పేర్కొన్నారు. ఏ నియమ ..మిగతా 2లో

## తమిళనాడులో కొత్త కూటమికి సన్నాహాలు?

2లో..

- సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయన్స్
- విజయ్ నాయకత్వంలో ఏర్పాటుకు సిద్ధం

# కుట్రలు చేసిన వారిని, అమలు చేసిన వారిని దోషులుగా నిలబెడతాం



**మొదటి పేజీ తరువాయి...**

వ్యాఖ్యానించారు. స్పీకర్ స్థానాన్ని అవమానించడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని సీఎం పేర్కొన్నారు. సభలో సభ్యులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజాసమస్యలపై చర్చకు సహకరించాలని కోరారు. అసెంబ్లీ వద్ద అంగప్రదర్శన చేసి మహిళలను ఇబ్బందిపెట్టిన ఘటనపై కూడా విచారణ చేపడుతున్నామని, డ్యూటీలో ఉన్న వారిపై జరిగిన దాడుల వివరాలను కూడా సేకరిస్తామని స్పష్టం చేశారు. ఎక్కడో ఉండి సూచనలు చేసిన వారు, అమలు చేసిన వారిపైనా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కుట్రధారులు, పాత్రధారులు అందరినీ శిక్షించేలా విచారణ చేస్తామని, క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో కేసీఆర్ ఫామ్‌హౌస్ రోడ్డును శుద్ధీకరణ చేశారని, ఫామ్‌హౌస్‌లో ఎమ్మెల్యేలతో మీటింగ్ పెట్టిన విపక్షనేత కేసీఆర్ చేసిన కుట్ర ఇదేనా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ముందు విధుల్లో ఉన్న మహిళా ఉద్యోగులను ఇబ్బంది పెట్టారని, దళితుడైన సభాపతిని ఘోరమైన పదంతో దూషించారని ఆరోపించారు. రాజకీయంగా ఎన్ని విభేదాలైనా ఉండొచ్చని, కానీ తల్లిని అవమానిస్తారా నిలదీశారు. సభాపతికి క్షమాపణలు చెప్పి తప్పును సరిదిద్దుకోవాలని అన్ని పార్టీలు సూచించాయని గుర్తు చేశారు. అంటరానితనం ప్రదర్శించిన వారిపై విచారణకు ఆదేశిస్తున్నాం. కుట్రలు చేసిన వారిని, అమలు చేసిన వారిని కోర్టు ముందు దోషులుగా నిలబెడతాం. అంటరానితనం ఘటనపై విచారణ అధికారిగా విజరుకుమార్‌ను నియమిస్తున్నాం. విచారణాధికారిగా హైదరాబాద్ జాయింట్ కమిషనర్ విజరుకుమార్‌ను నియామిస్తున్నాం. అసెంబ్లీ వద్ద అంగప్రదర్శన చేసి మహిళలను ఇబ్బందిపెట్టిన ఘటనపై కూడా విచారణ చేపడుతున్నాం. డ్యూటీలో ఉన్న వారిపై జరిగిన దాడుల వివరాలను కూడా సేకరిస్తాం. ఎక్కడో ఉండి సూచనలు చేసిన వారు, అమలు చేసిన వారిపైనా చర్యలు తీసుకుంటాం. కుట్రధారులు, పాత్రధారులు అందరినీ శిక్షించేలా విచారణ జరుగుతుంది. క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటాం. ఫామ్‌హౌస్‌లో భేటీ మొదలుకుని వరుస ఘటనలపై విచారణ జరిపిస్తామని అన్నారు. దళిత సభాపతిని అవమానించినందుకు అందరి మనోభావాలు దెబ్బతిన్నాయని, స్పీకర్‌ను దూషించడాన్ని ఖండిస్తూ ఎస్సీ ప్రజలు డప్పులతో నిరసన తెలిపారని సీఎం పేర్కొన్నారు. ఎక్కడ కుట్ర జరిగిందో అక్కడ డప్పు మోగించి వాళ్ల నిరసన తెలిపారని, ఫామ్‌హౌస్‌కు చాలా దూరంలో డప్పు కొట్టారే తప్ప ఎవరినీ తిట్టలేదు, దాడి చేయలేదని స్పష్టం చేశారు. దళిత సమాజానికి క్షమాపణలు చెప్పాలని మాత్రమే వారు కోరారని, వారికి కేసీఆర్ క్షమాపణలు చెప్పకుండా మరో కుట్రకు ఆదేశించారని వెల్లడించారు. కేసీఆర్ ఆదేశాల మేరకే శుద్ధి చేశామని బీఆర్ఎస్ నేత సంధ్యారావు పోస్టు చేశారని, పదేళ్లు సీఎంగా ఉండి విజ్ఞత కలిగిన నాయకుడు ఇలా చేస్తారా ప్రశ్నించారు.

శుద్ధి చేయాల్సింది నేలను కాదని, అంటరానితనం ఆలోచనలను శుద్ధి చేయాలని, తరతరాలుగా వాళ్ల మనసుల్లో ఉన్న కుళ్లు, అంతరాలను శుద్ధి చేయాలని హితవు పలికారు. దళితులు నడిచారని నేలను శుద్ధి చేయించిన దొర అహంకారాన్ని శుద్ధి చేయాలని, దళితులను అవమానించిన ప్రతి ఒక్కరిని చట్టపరంగా కూడా శిక్షిస్తామని హెచ్చరించారు. మల్లికార్జున ఖర్గే, ప్రసాద్‌కుమార్‌కు జరిగిన అవమానాలు వ్యక్తులకు జరిగినవి కాదని, కులవివక్ష, అణచివేత చర్యలను ప్రజా ప్రభుత్వం ఉపేక్షించదని స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ శుద్ధీకరణపై గవర్నర్‌కు ఫిర్యాదు

**మొదటి పేజీ తరువాయి...**

దూషించారని దీన్ని నిరసిస్తూ కేసీఆర్ ఫామ్ హౌజ్ దగ్గర డప్పులతో దళితులు నిరసన తెలిపిన ప్రాంతాన్ని శుద్ధి చేయడం కేసీఆర్ దళిత వ్యతిరేక విధానాలకు నిదర్శనమని అద్లూరి లక్ష్మణ్ తెలిపారు. ఈ రెండు ఘటనలపై డిప్యూటీ సీఎం భట్టి నేతృత్వంలో పలువురు మంత్రులు, గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లా దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. దళితులు ప్రజాస్వామ్యంగా నిరసన తెలిపితే కేసీఆర్ అవమానించారు. తన ఫామ్‌హౌస్ రోడ్డులో దళితులు నడిచారని కేసీఆర్ శుద్ధి చేయించారు. కేసీఆర్ చూపించిన అంటరానితనంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశాం. బీఆర్ఎస్ నేతలు స్పీకర్, స్పీకర్ తల్లిని కూడా దూషించారు. బీఆర్ఎస్ నేతలు చేసిన శుద్ధీకరణపై కేసీఆర్ ఇప్పటికైనా స్పందించాలి. దళితులను అవమానించటం కేసీఆర్ ఆదేశాలతోనే జరుగుతున్నదా, కేసీఆర్ ఆదేశించకపోతే ఎందుకున్ అన్నారు. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల ఫిర్యాదుపై స్పీకర్ స్పందించారని, ఘటనపై విచారణకు ఆదేశించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారని లక్ష్మమ్ తెలిపారు. ప్రజాపాలనలో అంటరానితనానికి తావు లేదని, ఇలాంటి కుల వివక్ష ఘటనలను సహించబోమని అద్లూరి ప్రకటించారు. బీఆర్ఎస్ నేతల తీరును గవర్నర్‌కు వివరించడం కోసమే తాము లోక భవన్‌కు వెళ్లినట్లు ఆయన తెలిపారు. మరోవైపు ఉదయం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కేటీఆర్ నేతృత్వంలో గవర్నర్‌ను కలిసి అసెంబ్లీలో తొలిరోజు వివాదం, తమ సస్పెన్షన్ గురించి వివరించారు.

# గవర్నరుకు బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు

**మొదటి పేజీ తరువాయి...**



లేకుండా చేశారని, రాష్ట్రంలో నిరుద్యోగులను ఏవిధంగా మోసం చేశారో వివరించామని పేర్కొన్నారు. పార్లమెంటుకు రాహుల్‌గాంధీ వెళ్లినట్లే, నల్ల టీషర్టులు వేసుకుని వచ్చామని, వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై నిరసన తెలిపేందుకు అసెంబ్లీకి వెళ్లామని కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభ్యులపై నడిరోడ్డుపై పోలీసులు ఎలా దాడి చేశారో గవర్నర్‌కు ఆధారాలు చూపాం. సబితపై పోలీసుల దాడి, అవమానంపై గవర్నర్‌కు ఆధారాలు సమర్పించాం. సునీత చీర లాగి దుశ్శాసన పర్వానికి తెరలేపడంపై ఆధారాలు సమర్పించాం. మాపై దాడులు చేసి మాపైనే కేసులు పెట్టారని గవర్నర్‌కు వివరించాం. దాడులపై కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే కేసు నమోదు కాలేదు. పార్లమెంటుకు రాహుల్‌గాంధీ వెళ్లినట్లే మేము నల్ల టీషర్టులు వేసుకుని వచ్చాం. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై నిరసన తెలిపేందుకు అసెంబ్లీకి వెళ్లామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1,000 రోజుల పాలనకు నిరసనగా నల్ల చొక్కాలు ధరించి అసెంబ్లీకి వెళ్లిన తమ ఎమ్మెల్యేలపై పోలీసులు దౌర్జన్యం చేశారని ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని అవమానించారని, ఈ దాడులపై కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని పేర్కొన్నారు. దీనికి విరుద్ధంగా తమ పార్టీ నేతలపైనే అక్రమంగా కేసులు బనాయించారని ఆయన మండిపడ్డారు. వంద రోజుల్లోనే హామీలన్నీ అమలు చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, 1,000 రోజులు గడిచినా 420కి పైగా వాగ్దానాలను గాలి కొదిలేసిందని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు కింద రూ. 73 వేల కోట్లు అందిస్తే, ప్రస్తుత ప్రభుత్వం కనీసం యూ కూడా సరఫరా చేయలేని దుస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. రైతు బీమాను నీరుగార్చి, నిరుద్యోగ యువతను మోసం చేస్తోందని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న ఈ పరిణామాలపై తక్షణమే జోక్యం చేసుకోవాలని గవర్నర్‌ను కోరినట్లు కేటీఆర్ వివరించారు.



# దేశవ్యాప్తంగా రైల్వే మల్టీ ట్రాకింగ్

**మొదటి పేజీ తరువాయి...**

గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ ప్రాజెక్టుల పూర్తితో ఆయా మార్గాల్లో రైళ్ల రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. నాలుగు రాష్ట్రాల్లోని 17 జిల్లాల పరిధిలో నాలుగు లైన్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 10,021 కోట్లుగా కేంద్రం పేర్కొంది. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక పరిధిలో ఐదు మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు రాబోతున్నాయి. కొత్త లైన్ల నిర్మాణం ద్వారా రైల్వే నెట్‌వర్క్ సామర్థ్యం పెరగడమే కాకుండా, సరుకు రవాణా, ప్రయాణికుల రైళ్ల వేగం కూడా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వీటిని 2029-30 నాటికి పూర్తి చేయాలని ప్రణాళిక వేసింది. బుల్లెట్ రైలు ప్రారంభోత్సవం 2027లో జరగనుంది. దీని నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. పనులు డిసెంబర్ నాటికి పూర్తవుతాయి. వచ్చే ఏడాది మే-జూన్ నాటికి టెస్టింగ్ కోసం రైలు పట్టాలపైకి వస్తుంది. టెస్టింగ్ పూర్తయిన తర్వాత ప్రారంభోత్సవం జరుగుతుందని అన్నారు. ఇందులో, అరక్కోణం- రేణిగుంట సెక్షన్‌లో 77 కి.మీ. పొడవుతో 3, 4 లేన్ల నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేయాలని నిర్ణయం తీసుకుంది. అలాగే, ఘట్‌కేసర్-కాజీపేట మధ్య 110 కి.మీ. పొడవుతో నాలుగో లేన్ నిర్మాణానికి రూ.2,419 కోట్లతో ఆమోదం లభించింది. దీంతో పాటు వైట్‌ఫీల్డ్-బంగారుపేట మధ్య 47 కిలోమీటర్ల పొడవుతో 3, 4 లైన్ల నిర్మాణం, 159 కిలోమీటర్ల మేర సేలం-కరూర్-దుండిగల్ డబ్లింగ్, 147 కిలోమీటర్ల మేర హోసూర్-ఒమలూరు డబ్లింగ్‌కు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టుల నిర్మాణంతో రైళ్ల రాకపోకల సామర్థ్యం పెరిగి, రద్దీ తగ్గనున్నట్లు ప్రభుత్వం అభిప్రాయ పడింది. దేశవ్యాప్తంగా ఉన్న అనేక ప్రముఖ పర్యటక ప్రదేశాలకు రైలు మార్గాలు మెరుగుపడనున్నట్లు తెలిపింది. తారాతరిణి ఆలయం, జగన్నాథ ఆలయం(ఝూర్సుగూడ సమీపంలోని పురాతన ఆలయం), బంధవ్‌గఢ్ టైగర్ రిజర్వ్, అమర్‌కంటక ఆలయం, అచానకమ్మర్ టైగర్ రిజర్వ్ వంటి ప్రముఖ పర్యాటక, పుణ్యక్షేత్రాలకు రైలు కనెక్టివిటీ పెరుగుతుందని అంచనా వేసింది. దీంతో పాటు సరుకు రవాణాకు కూడా ఈ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడనున్నాయి. ముఖ్యంగా బొగ్గు, సిమెంట్, ఇనుము, ఉక్కు వంటి సరుకుల రవాణా సులభతరం కానుంది. దీనివల్ల ఏడాదికి అదనంగా సుమారు 47 మిలియన్ టన్నుల సరుకు రవాణాకు మార్గం సులభతరం అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. సమగ్ర ప్రణాళిక, భాగస్వాముల సంప్రదింపుల ద్వారా బహుళ- రవాణా అనుసంధానాన్ని, లాజిస్టిక సామర్థ్యాన్ని పెంపొందించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. పీఎం గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ ఆధారంగా ఈ ప్రాజెక్టులు ప్రణాళిక రచించారు. ఈ ప్రాజెక్టులు ప్రజలు, వస్తువులు, సేవల రవాణాకు నిరంతరాయ అనుసంధానాన్ని అందిస్తాయని ప్రభుత్వం అభిప్రాయపడింది. రైల్వే నెట్‌వర్క్ పెరగడం వల్ల దేశంలో చమురు దిగుమతులు తగ్గుతాయని అభిప్రాయపడింది. దాదాపు 12 కోట్ల లీటర్ల చమురు దిగుమతి ఆదా అవుతుందని తెలిపింది. అలాగే, 62 కోట్ల కిలోల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు తగ్గుతాయని పేర్కొంది.

# స్పష్టమైన అజెండా తర్వాతే సభకు వస్తాం...

**మొదటి పేజీ తరువాయి...**

నిబంధనల ప్రకారంగా సస్పెండ్ చేశారని ప్రశ్నించారు. కొత్తగా ఏమైనా పుస్తకం తయారు చేసుకున్నారా ప్రశ్నించారు. గ్రామాల్లో ఏడు గంటల కరెంట్ కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. బీఏసీలో చెప్పినట్లు సభ నడుపుతారా లేదా రాష్ట్రంలో అనేక సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 22ఏ పై ఎప్పుడూ చర్చిస్తారో చెప్పే వరకు సభలో మా ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలపై అధికార పార్టీ సభ్యులు మండిపడ్డారు. భలో లేనివారిని సస్పెండ్ చేయడం దారుణం. ఇష్టానుసారం సస్పెండ్ చేయడం బాధాకరం. రైతు సమస్యలపై చర్చ ఉంటుందని ప్రభుత్వం హామీ ఇచ్చింది. బీఏసీలో చెప్పిన ప్రకారం సభ నడుపుతారా అని అన్నారు. సభ ఔన్నత్యాన్ని కాపాడటం మనందరి బాధ్యతన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభ స్థానంలో ఉన్న వారి గౌరవాన్ని కాపాడేలా మాట్లాడాలని హితవు పలికారు. ఏ అంశంపైనైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న మంత్రి శ్రీధర్‌బాబు సభ కార్యక్రమాలను నిరంతరం అడ్డుకోవడం సమంజసమా అని మంత్రి శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. సభ సజావుగా సాగడం బీజేపీ సభ్యులకు ఇష్టం లేనట్లుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని రోజులైనా సభ నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. దళిత వర్గాలు, బలహీనవర్గాల హక్కులను కాపాడాలని సూచించారు. సామాజిక న్యాయం చేయాలని లేకపోతే ఏమనాలని ప్రశ్నించారు. విద్యాశాఖలో తెచ్చిన సంస్కరణలపై చర్చకు సిద్ధంగా ఉన్నామని, 22ఏ సమస్యపైనా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేస్తున్నామని వెల్లడించారు. బీజేపీ సభ్యుల వైఖరి మార్చుకుంటేనే మరింత ఎదుగుతారని మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు పలికారు. దళితులను అవమానించినవారిని సమర్థించడం మంచి పద్ధతి కాదని సూచించారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడితే వారిని మెచ్చుకోవచ్చని పేర్కొన్నారు. సభ సజావుగా జరగడం బీజేపీ సభ్యులకు ఇష్టంలేదన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సభ్యసమాజం తలదించుకునేలా స్పీకర్‌పై ఇష్టానుసారం మాట్లాడతారా అని నిలదీశారు. నిరసన కార్యక్రమం చేస్తుంటే శుద్ధి చేయడం మంచి పద్ధతా? అని ప్రశ్నించారు. ఎర్రవల్లిలో దళితులు కార్యక్రమం చేసిన చోట శుద్ధి చేయడాన్ని ఏమనాలని?, ఖర్గే కూర్చున్న వేదికను ఎందుకు శుద్ధి చేశారో సమాధానం చెప్పాలని బీజేపీ సభ్యులను డిమాండ్ చేశారు. శాసనసభ నుంచి బీజేపీ వాకౌట్ చేసింది. ప్రభుత్వం అజెండా అంశాలను ముందే ఇవ్వట్లేదని బీజేపీ ఎమ్మెల్యేలు ఆరోపింటారు. స్పష్టమైన అజెండా ఇచ్చిన తర్వాతే సభ వస్తామని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.



# వినాయక ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి

## మండప నిర్వాహకులకు పోలీసుల అవగాహన సదస్సు

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం)**

వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, కూకట్‌పల్లి సీఐ డి. స్వామి గౌడ్ సూచించారు. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యుల కోసం ఎన్ఆర్‌సీ గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, కూకట్‌పల్లి సీఐ డి. స్వామి గౌడ్, ఎస్సైలు చంద్రశేఖర్, రవీందర్ రెడ్డి, తుకారం తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు. వినాయక మండపాల నిర్వాహకులు, ఆర్గనైజర్లు, కమిటీ సభ్యులకు ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి, విద్యుత్ శాఖ అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిబంధనలు పాటిస్తూ పండుగను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. నిమజ్జన కార్యక్రమాన్ని కూడా పోలీసుల సూచనలు, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు అధికారులు ఇచ్చిన సూచనలను పూర్తిగా పాటిస్తామని తెలిపారు. వినాయక మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని, డీజేలకు దూరంగా ఉంటూ మైకులు, రంగురంగుల విద్యుత్ దీపాలు, బ్యాండ్ మేళాలతో శాంతియుతంగా ఊరేగింపు నిర్వహించి వినాయకుడిని నిమజ్జనం చేస్తామని పేర్కొన్నారు. ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా భక్తి, సామరస్య వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరిస్తామని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో యువజన కమిటీ సభ్యులు నందు, రోహిత్, రిత్విక్, నాని, జశ్వంత్, అఖిల్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్

**మొదటి పేజీ తరువాయి...**

కొనసాగించే పరిస్థితి మానుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. సభాపతి సూచన చేస్తే వాదన పెట్టుకోకుండా సభ సజావుగా నడిచేలా చూడాలన్నారు. వెల్‌లోకి వచ్చి చేయాల్సిన అవమానాలన్నీ చేసి స్పీకర్‌పై సవాల్ విసురుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మగౌరవానికి భంగం కలిగించే ప్రయత్నం చేయొద్దని కోరారు. విభజన తీసుకురావడానికి మరో ప్రయత్నం మంచిది కాదని, సభాపతితో పాటు వారి తల్లిని దూషిస్తే నిరసనలు తెలిపారని అన్నారు. నిన్న నిరసనలో భాగంగా దళిత సంఘాలు ఎర్రవల్లిలోని రోడ్డుపై నడిస్తే అక్కడ పసుపు నీళ్లతో శుద్ధి చేశారని భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. పసుపు నీటితో రోడ్డు శుద్ధి చేసి అవమానించడమే కాకుండా న్యాయం కావాలంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. న్యాయం కావాల్సింది బలహీనవర్గాలు, దళిత, గిరిజనులకని పేర్కొన్నారు. బీఆర్?ఎస్ చేతుల్లో అవమానానికి గురవుతున్న పేద ప్రజలకు న్యాయం జరగాలని చెప్పారు. విపక్ష నేతల ఆగడాలు, అవమానాలను ప్రభుత్వం సంయమనంతో భరిస్తోందని చెప్పారు. రాష్ట్రాన్ని విపక్ష నేతలు ఏం చేయాలనుకుంటున్నారని ప్రశ్నించారు. దొరతనం పోకడలను భరించడానికి తెలంగాణ రాష్ట్రం సిద్ధంగా లేదని ఘాటుగా స్పందించారు.



# తమిళనాడులో కొత్త కూటమికి సన్నాహాలు?

## సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయన్స్

## విజయ్ నాయకత్వంలో ఏర్పాటుకు సిద్ధం

**చెన్నై, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం)**

తమిళనాడులో కొత్త రాజకీయాల్లో కీలక పరిణామం జరిగింది. తమిళగ వెట్రి కళగం (టీవీకే) నేతృత్వంలోని కొత్త కూటమి ఆవిర్భవించింది. దానికి "సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయన్స్" అని పేరు పెట్టారు. చెన్నైలోని పనైయూర్‌లో ఉన్న పార్టీ ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన రెండో కూటమి సమన్వయ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ పేరే తమ కూటమి సిద్ధాంతాలను, అజెండాను తెలియజేస్తోందని తమిళనాడు పీసీసీ అధ్యక్షుడు మాణికం ఠాగూర్ తెలిపారు. తమిళనాడు హక్కుల కోసం పోరాడే పార్టీలన్నీ ఈ కూటమిలో ఉన్నాయని ఆయన చెప్పారు. త్వరలో జరిగే ఉపఎన్నికల్లో కూటమి ఉమ్మడిగా పోటీచేస్తుందని మాణికం ఠాగూర్ ప్రకటించారు. లౌకికవాదం, సామాజిక న్యాయం, రాష్ట్ర హక్కుల సాధనే ధ్యేయంగా బరిలోకి దిగనున్న కొత్త కూటమి త్వరలో జరిగే ఉపఎన్నికల్లో సత్తా చాటేందుకు వ్యూహరచన చేస్తోంది. టీవీకే వ్యవస్థాపకుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశంలో కాంగ్రెస్, విదుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే), మరుమలర్చి ద్రవిడ మున్నేట్ర కజగం (ఎండీఎంకే), ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐఎంయూఎల్) వంటి కీలక భాగస్వామ్య పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచి వంటి వారు



ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

## ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్

**బుద్వేల్, సెప్టెంబరు 9 (ప్రభాత ఉదయం):**

ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచి లాంటి వారని రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ అన్నారు. మైలార్దేవుపల్లి డివిజన్ దుర్గా కన్వెన్షన్ లో బుధవారం ఉ పాధ్యాయ దినోత్సవాలను నిర్వహించారు. మండల, జిల్లా స్థాయిలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎం పికైన ఉ పాధ్యాయులను ఎమ్మెల్యే టీ ప్రకాశ్ గౌడ్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులంటే తనకు అమితమైన ప్రేమ అని గుర్తు చేసుకున్నారు. విద్య అంటే చాలా ఇష్టం అన్నారు. ఉపాధ్యాయుల కృషి సమాజంలో ఎనలేనిదన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిని సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఉ పాధ్యాయులకు సూచించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో విద్యకు ప్రదమ ప్రాదాన్యతనిస్తు ముందుకు సాగుతున్నామన్నారు. రాజేంద్రనగర్ మం డల విద్యాధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ, రాజేంద్రనగర్ మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ లకు కష్టపడి పనిచేసే మనస్తత్వం ఉ ందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం రంగారెడ్డి జిల్లా నాయకులు గోపాల్ నాయక్, బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయ రాలు ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు ఎం ప్రభాకర చారి, జి శరవణ్ కుమార్, యాదగిరి, మహేశ్, సుదర్శన్, శ్రీనివాస్ సాగర్, వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, అంజనేయులు, జనార్ధన్చారి, బాలక్రిష్ణ, దస్తగిరి, ఖాలేద్, శ్రీనివాస్ రెడ్డి, బాబురావు, భిక్షపతి, ముస్తఫా, రమేశ్, శివరాజ్, కృష్ణ లు పాల్గొన్నారు.



నగరంలో సమావేశమైన టీ యూ సీ పీ ఏ ప్రతినిధులు

# ప్రతి మండలంలో క్రైస్తవుల కోసం శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలి

## టీయుసీపీఏ డిమాండ్

**బుద్వేల్, సెప్టెంబరు 9 (ప్రభాత ఉదయం) :**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న క్రైస్తవులకు ముఖ్యంగా ప్రొటెస్టంట్, క్యాథలిక్ కమ్యూనిటీ లకు రాజకీయ అవకాశాలు కల్పించాలని, ధీర్గ కాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ యూనైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ (టీయ సీపీఏ) ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా టీయుసీపీఏ ప్రధాన కార్యదర్శి గోనె సోలోమన్ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ పి మెన్నో జోయల్ నేతృత్వంలో కమిటీ సభ్యులు సి బెనోని రిచర్డ్, పాస్టర్ జయకుమార్, పాస్టర్ చిట్టిబాబు, బి ప్రేంసాగర్, సి హేమలత, ఎం.శాలిని, ఐ నవీన్ లు మాట్లాడుతూ, క్రైస్తవ కమ్యూనిటీలు ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఓబీసీ, ఓసీ వంటి అన్ని సామాజిక వర్గాలలో విస్తరించి ఉండి, రాష్ట్ర జనాభాలో కీలకమైన బాగంగా ఉన్నారన్నారు. పాస్టర్లకు ప్రతి నెల గౌరవ వేతనం అమలు చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని మండలాలలో క్రైస్తవ స్మశానవాటికల కోసం భూమిని కేటాయిం చాలన్నారు. విద్వేష ప్రసంగాలకు వ్యతిరేకంగా ఒక సమగ్ర బిల్లును ప్రవేశ పెట్టాలన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా క్రైస్తవ నాయకుడిని నియమించాలన్నారు. శాసనమండలి లో క్రైస్తవులకు ఒక ఎమ్మెల్సీ సీటు ను కేటాయించాలన్నారు. క్రిష్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ను నియమిం చాలన్నారు. మైనారిటీ కమిషన్ వైస్ చైర్మన్ గా క్రైస్తవ ప్రతినిధి ని నియమించాలన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖలలో క్రైస్తవ కమ్యూనిటీ ప్రతినిధులను డైరెక్టర్లుగా నియమించాలన్నారు. కార్పోరేషన్లు, మున్సి పాలిటీలలో క్రైస్తవ ఓ ఆప్షన్ సభ్యులను నియమించాలన్నారు. మార్కెట్ కమిటీ లలో చైర్మన్లుగా కమిటీ సభ్యులుగా క్రైస్తవులను నియమించాలన్నారు. జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిలో పార్టీ పదవులలో క్రైస్తవులకు న్యాయం చేయాలన్నారు.



# కాళోజీ స్ఫూర్తితో లక్ష్యాలను సాధించాలి

## గద్వాల మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం)**

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని బుధవారం గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాలోజీ చిత్రపటానికి గద్వాల మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి మాట్లాడుతూ... ప్రజాకవి కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో గర్వకారణమని అన్నారు. కాళోజీ తన ధిక్కార స్వరంతో సమాజంలోని అన్యాయాలపై నిరంతరం పోరాడారని గుర్తుచేశారు. విద్యార్థులు కాళోజీని స్ఫూర్తిగా తీసుకుని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లకు అధైర్యపడకుండా అనుకున్న లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.ప్రతిభావంతులైన విద్యార్థులకు సత్కారం:తెలుగు భాషలో 99 మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులను కళాశాల తెలుగు అధ్యాపకులు బోరవెల్లి పవన్ కుమార్, గండిచెరువు శేఖర్ ల సౌజన్యంతో విద్యార్థులకు శాలువాలు, కలములు , బహుమతులతో మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వీరన్న, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు






రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ పత్తికుంట వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి, గణేష్ ఉత్సవ సమితి నాయకులు వై శ్రీధర్, తదితరులు

# పత్తి కుంట వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**బుద్వేల్, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం) :**

ఈనెల 14న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ వద్దగల పత్తికుంట (వినాయక సాగర్ ) వద్ద నిమజ్జన ఏర్పాట్లు ఎంత వరకు వచ్చాయి... అనే విషయంపై రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలిసి వెళ్లి బుధవారం పరిశీలించారు. పత్తి కుంట లో చెత్తాచెదారం లేకుండా చూడాలని.... పరిసరాలన్నీ శుభ్రం చేయాలని సూచించారు. వీధి దీపాలు అమర్చాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు గురవకుండా చూడాలన్నారు. క్రేన్లు సకాలంలో ఏర్పాటు చేసే విధంగా ఇంజనీరింగ్ విభాగం అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. హైదరాబాద్ నగరంలో వినాయక నిమజ్జోత్సవాలు పెద్ద ఎత్తున జరుగుతాయని ఈ నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలన్నారు. పత్తి కుంట ను పరిశీలించిన వారిలో రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# కెనడా ఉత్పత్తులపై అమెరికా నిషేధం

## అమల్లోకి తెచ్చిన ప్రతీకార సుంకాలు

అమెరికా– కెనడా మధ్య వాణిజ్య వివాదం మరింత ముదిరింది. కెనడా విధించిన ప్రతీకార సుంకాలు అమల్లోకి వచ్చిన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. కెనడా నుంచి దిగుమతి అయ్యే వాహనాలు, ఆటో విడిభాగాలు, మద్యం, పాల ఉత్పత్తులపై ఆంక్షలు విధిస్తూ ఏకంగా ఐదు ఉత్తర్వులు జారీ చేశారు. భారీ, దీర్ఘకాలిక అమెరికా ప్రభుత్వ కాంట్రాక్టుల్లో కెనడియన్ ఉత్పత్తులపై నిషేధం వించాలని జనరల్ సర్వీసెస్ అడ్మినిస్ట్రేషన్‌ను ఆదేశించారు. అమెరికా ఉత్పత్తులకు కెనడా పూర్తి న్యాయమైన పరస్పర ప్రయోజనం కల్పించే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఎంపిక చేసిన కెనడియన్ వాహనాలు, ఆటోమొబైల్ విడిభాగాలను అమెరికాలోకి దిగుమతి చేయకుండా నిషేధించేలా ట్రంప్ తొలి ఉత్తర్వును జారీ చేశారు.




బాబుల్ రెడ్డి నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న బీ ఆర్ ఎస్ నాయకులు

# అంధకారంలో కాటేదాన్ డివిజన్ పరిధిలోని బస్తీలు

**బుద్వేల్, సెప్టెంబరు 9 (ప్రభాత ఉదయం) :**

కాటేదాన్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వీది ధీపాలు లేక అంధకారం నెలకొన్నదని బీఆర్ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్ ఆరోపించారు బుధవారం బాబుల్ డ్డినగర్ బస్తీ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పార్టీ నాయకులు నోముల రాము యాదవ్, గుమ్మడి మైసిరెడ్డి, గంజి రాజు, కొంపల్లి జగదీశ్, ఉప్పల్ శ్రీను, అశోక్ కుమార్, రామస్వామి, సంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి , ప్రదీప్ లతో కలసి మాట్లాడారు. మోహన్రెడ్డినగర్, బాబుల్ రెడ్డి నగర్, బృందావన్ కాలనీ, లాల్ బహదూర్ నగర్, దళిత బస్తీ, వడ్డెర బస్తీ, ఆదర్శనగర్, బుద్వేల్ రైల్వే స్టేషన్ బస్తీ, నేతాజీ నగర్, శ్రీరాంనగర్, వెంకటేశ్వర కాలనీ తదితర ప్రాంతాలలో వీధి దీపాలు వెలుగకపోవడంతో అంధకారం నెలకొందన్నారు. ఇటీవల కురుస్తున్న వర్గాలకు చీకటి తోడవడంతో విష పురుగులు, పాముల సంచారం ఎక్కువైందన్నారు. డ్రైనేజీ నీరు రోడ్లపై నిలవడం వల్ల దుర్గంధం వెదజల్లుతుందని, దోమలు విపరీతంగా వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ సమస్యలపై జీహెచ్ఎంసీ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. దారూల్ ఉలూమ్ మదర్సా నుంచి శివరాంపల్లి రైల్వే స్టేషన్ వెళ్లే ప్రధాన మార్గంలో ఒక్క వీధి దీపం కూడా వెలుగడం లేదన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యలన్నింటిపైన అధికారులు స్పందించి పరిష్కారం చూపాలన్నారు.



మాజీ కౌన్సిలర్ కె సౌభాగ్య ను పరమార్శిస్తున్న బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి

# మాజీ కౌన్సిలర్ కె సౌభాగ్యను పరమార్శించిన బీఆర్ఎస్ నేత పి కార్తీక్ రెడ్డి

**బుద్వేల్, సెప్టెంబరు 9 (ప్రభాత ఉదయం)**

అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ కౌన్సిలర్ కె సౌభాగ్య ను బుధవారం బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి ఎన్ఐఆర్డీపీఆర్ క్యాం పస్ లోని ఆమె నివాసంలో కలసి పరమార్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకుని, త్వరగా కోలుగోవాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నామన్నారు. మేము మీకు అండగా ఉంటాం.. ఏ భాద పడవద్దని గుర్తు చేశారు. సౌభాగ్య ను పరమార్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు కోరని మహత్మా, బీఆర్ఎస్ నాయకులు ఎర్రాళ్ల యాదయ్య, కోరని మహాత్మా, శీలం తురుపతి రెడ్డి, పచ్చ శ్రీనివాసులు, ఎ తానేష గౌడ్, నవీన్. యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో కాళోజీ నారాయణ రావు 112వ జయంతి వేడుకలు





కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి

**బుద్వేల్ , సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం) :**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రజలను చైతన్యం చేసిన మేధావి కాళోజీ నారాయణ రావు అని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి అన్నారు. బుద్వేల్ లోని అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం కాళోజీ నారాయణ రావు 112వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణ రావు సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో అత్తాపూర్ ఈ ఈ వెంకట శేషయ్య, రాజేంద్రనగర్ జోనల్ ఏఓ చంద్రశేఖర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దళారులదే హవా

### గద్వాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమాలకు అడ్డా... ఒరిజినల్ డాక్యుమెంట్లు లేకుండానే రిజిస్ట్రేషన్లపై విచారణ జరిపించాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం)**



జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దళారులదే హవా నడుస్తోంది. ఇంటి నంబరు ఉంటే చాలు, నిషేధితా జాబితాలున్నా, డబుల్ రిజిస్ట్రేషన్లు జరగాలన్నా దళారులు దర్జాగా వాటిని చేయిస్తున్నారు. గతంలో ఒకే రోజు వందల రిజిస్ట్రేషన్లు చేపట్టిన దాఖలాలున్నాయి. జిల్లా రిజిస్టార్ కార్యాలయంలో బయట వ్యక్తులు దళారులు ఎవరు ఉండకూడదని నిబంధనలు ఉన్నాయి, అయినా కూడా అవేమి పట్టించుకోకుండా అధికారులు వారికి వంత పాడటంతో వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. అధికారులకు దళారులు చెప్పిందే వేదం అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దళారీల మధ్యవర్తుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ అవినీతి పెంచి పోషిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులు స్పందించి సబ్ రిజిష్టర్ కార్యాలయం లో అవినీతి కి తావు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని క్రయవిక్రయదారులు కోరుతున్నారు.గద్వాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమాలకు అడ్డా -- ఒరిజినల్ డాక్యుమెంట్లు లేకుండానే రిజిస్ట్రేషన్లపై విచారణ జరిపించాలిగద్వాల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారిందని, డబ్బుల కోసం ఒరిజినల్ డాక్యుమెంట్లు, లింక్ పత్రాలు లేకుండానే ఇతరుల స్థలాలను వేరొకరి పేరిట రిజిస్ట్రేషన్ చేస్తున్నారని బాధితుడు శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... గద్వాల పట్టణ పరిధిలోని రెవెన్యూ కాలనీ సర్వే నంబర్ 458లోని ఒక ప్లాట్‌ను కొనుగోలు చేసేందుకు దాని యజమాని అనిల్ అనే వ్యక్తితో శ్రీనివాస్ రెడ్డి ఒప్పందం (అగ్రిమెంట్) కుదుర్చుకున్నారు. ఒప్పందంలో భాగంగా కొంత నగదును చెల్లించగా, యజమాని అనిల్ బాండ్ పేపర్‌పై అగ్రిమెంట్ రాసిచ్చి, ప్లాట్‌కు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు, ప్రాపర్టీ ఎన్ ఓసీ, ఇతర పత్రాలన్నింటినీ శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. అయితే, కొన్నినెలల క్రితం ప్లాట్ యజమాని అనిల్ అకాల మరణం చెందారు.ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని మృతుడు అనిల్ సోదరీలు, ఒరిజినల్ పత్రాలు శ్రీనివాస్ రెడ్డి వద్ద ఉన్నప్పటికీ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులతో కుమ్మక్కై సదరు ప్లాట్‌ను ఇటీవల మరొక వ్యక్తికి అక్రమంగా విక్రయించి రిజిస్ట్రేషన్ చేయించారు.ఈ విషయమై శ్రీనివాస్ రెడ్డి సబ్ రిజిస్ట్రార్‌ను నిలదీయగా, డాక్యుమెంట్లు పోయాయని చెప్పడంతో రిజిస్ట్రేషన్ చేశామని చెప్పడంతో... ఒరిజినల్ డాక్యుమెంట్లు పరిశీలించకుండా, సరైన ఆధారాలు లేకుండా రిజిస్ట్రేషన్ చేయడం అన్యాయమని శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించడంతో కార్యాలయం వద్ద గందరగోళ వాతావరణం నెలకొంది.



## జలమండలిలో ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం)**

పద్మవిభూషణ్, ప్రజాకవి, తెలంగాణ వైతాళికుడు స్వర్గీయ శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను బుధవారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ..తనకు కాళోజీనారాయణరావుతో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని స్మరించుకున్నారు. ఆయనతో గడిపిన సందర్భాలు, ఆయన వ్యక్తిత్వం, ప్రజల పట్ల చూపిన మమకారం తనకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలిచాయని పేర్కొన్నారు.అలాగే.. ప్రజల గొంతుకగా, తెలంగాణ భాషా, సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా కాళోజీ నారాయణరావు నిలిచారని కొనియాడారు. తన రచనలు, కవిత్వం ద్వారా సామాజిక చైతన్యాన్ని రగిలించడంతో పాటు ప్రజల సమస్యలపై నిరంతరం స్పందించిన మహనీయుడని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడటమే తన జీవితధ్యేయంగా భావించిన కాళోజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, ఆపరేషన్స్ డైరెక్టర్ ప్రభు, ఫైనాన్స్ డైరెక్టర్ కేదారేశ్వరి, రెవెన్యూ డైరెక్టర్ కిరణ్ కుమార్, ప్రాజెక్టు డైరెక్టర్ మహేష్ కుమార్, సీజీఎం రాజశేఖర్ పాల్గొన్నారు.



## కేటీఆర్‌పై పోలీసులకు కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

### సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ చర్యలు తీసుకోవాలని డిమాండ్

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై సమగ్ర విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాలానగర్ ఏసీపీకి ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ముఖ్యమంత్రి వంటి అత్యున్నత రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు తమ మాటల్లో హుందాతనం, సంయమనం పాటించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.కేటీఆర్ చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలపై పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మూసాపేట ఏఎంసీ చైర్మన్ కొండమీద పుష్పారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు పులి శ్రీకాంత్‌గౌడ్, జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి ఏ. మధుమోహన్, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు పులి శివకుమార్‌గౌడ్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కే. క్రాంతి, ప్రశాంత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చందర్‌రావు, కూకట్‌పల్లి అధ్యక్షుడు కే. నాగరాజు, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చీటకోరు కృష్ణ, భరత్‌నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి ఏ. రాజు అనిల్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. ఎమ్మెల్యే శంకరయ్యపై చర్యలు తీసుకోవాలి

### సనత్ నగర్ సిఐ కి ఫిర్యాదును అందజేసిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకరయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఫతేనగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు కంచి బిక్షపతితో కలిసి సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన పండాల సతీష్ గౌడ్, పోలీస్ స్టేషన్ సీఐ అశోక్‌కు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. కేసీఆర్‌పై ఎమ్మెల్యే శంకరయ్య చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని, వాటిపై చట్ట పరంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. భారతీయ న్యాయ సంహిత 2023లోని సంబంధిత నిబంధనల కింద కేసు నమోదు చేసి, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టాలని ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు. ప్రజా జీవితంలో ఉన్న ప్రముఖ నాయకుడిపై బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేయడం వల్ల ప్రజల్లో ఆందోళన, ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ఈ అంశాన్ని పోలీసులు తీవ్రంగా పరిగణించి, వ్యాఖ్యలకు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పండాల సతీష్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో భాగయ్య, సురేంద్ర నాయుడు, కుమారి జ్యోతి, ప్రియా, సునీత, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పాపిరెడ్డినగర్‌లో భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

### శ్రీ వీరాంజనేయ శివాలయంలో ప్రత్యేక పూజలు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం)**

శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని పాపిరెడ్డినగర్‌లోని శ్రీ వీరాంజనేయ శివాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ మండపంలో నిర్వహించిన ఈ వ్రత కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై వరలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించారు. వేద పండితులు పరమకుష వేంకట చార్యులు, గంగాధర్ ఆధ్వర్యంలో వేదమంత్రాల మంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఈ సందర్భంగా మహిళలు తమ కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం, శ్రేయస్సు కలగాలని వరలక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. సామూహికంగా నిర్వహించిన వ్రతంతో ఆలయ పరిసరాల్లో భక్తి భావం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉట్ల చంద్రారెడ్డి, ప్రభాకర్, పి. శంకర్‌రెడ్డి, లక్ష్మణ్, సత్యనారాయణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## సతుల స్థానంలో పతులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం)**

పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం భార్యలు ప్రజాప్రతినిధులైతే భర్తలు, తల్లి అయితే కొడు కులు సర్వసభ్య సమావేశాలకు హాజరు కావడం, ఇతర కార్యక్రమాలకు అధ్యక్షత వహించడం, పెత్తనం చెలాయించడం చట్టానికి వ్యతిరేకం. మహిళా ప్రజాప్రతినిధులకు బదులు వారి భర్తలు, కొడుకులు హాజరైతే చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ కమీషనర్ చట్టం చెబుతున్న నిబంధనలకు విరుద్ధంగా బుధవారం జరిగిన మల్దకల్ మండల సర్వసభ్య సమావేశంలో పంచాయతీ రాజ్ చట్టాని కి తూట్లు పొడినట్లు కన్పించింది. మల్దకల్ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి సతుల స్థానంలో పతులు హాజరయ్యారు. అధికారుల సాక్షిగా మహిళా సర్పం చులకు బదులు వారి భర్తలు హాజరయ్యారు. అంతే కాక సమావేశంలో భార్యల తరపున సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. పదవులు భార్యలది పెత్త నం భర్తలది అనేందుకు ఇది నిదర్శనమని పలువురు పేర్కొంటున్నారు. సర్పంచులు ఎన్నికైన భార్యలకు పా లనా వ్యవహారాల్లో ఓ మాదిరి సహకారం భర్తల నుంచి ఉంటే పర్వాలే దు కానీ వారిని పూర్తిగా పక్కనపెట్టి ముఖ్యమైన సమావేశాల్లో భర్తలు హాజరుకావడంపై విమర్శలు వస్తున్నాయి. గ్రామాల్లో పెత్తనమంతా స ర్పంచ భర్తలే చెలాయిస్తారన్నది బహిరంగ రహస్యం. ఈ ధోరణి మారి మహిళలు వారి సంపూర్ణ రాజకీయ అధికారాలు, హక్కులను పొందేలా చూడాలని పలువురు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీఓను వివరణ కోరగా... నేనేం చేయాలి అని పొంతన లేని సమాధానం ఇచ్చినట్లు తెలిసింది.

## గద్వాల శివారు ప్రభుత్వ సేకరిత భూముల్లో ఇంటి స్థల పట్టా ధ్రువపత్రాల పరిశీలన

### ఈ నెల 18లోగా అసలు పత్రాలు తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలి:గద్వాల తహసీల్దార్ హరికృష్ణ

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం)**

జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు గద్వాల మండలం,గద్వాల గ్రామ శివారు పరిధిలోని సర్వే నంబర్లు968,969,979,980,983,984, 985లో ప్రభుత్వం సేకరించిన భూముల్లో 2013 సంవత్సరంలో ఇంటి స్థల పట్టా ధ్రువపత్రాలు పొందిన లబ్ధిదారులు తమ వద్ద ఉన్న అసలు పట్టా ధ్రువపత్రాలు, సంబంధిత ఇతర పత్రాలను ఈ నెల 18వ తేదీలోగా గద్వాల తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని తహసీల్దార్ హరికృష్ణ తెలిపారు. సదరు భూముల్లో ప్రభుత్వం 350 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో, ఇంటి స్థల పట్టా ధ్రువపత్రాలకు సంబంధించి కొంతమంది లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి రిట్ పిటిషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. గౌరవ ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు లబ్ధిదారుల వద్ద ఉన్న పట్టా ధ్రువపత్రాలను ప్రభుత్వ రికార్డులతో సరిపోల్చి, వాటి నిజానిజాలను నిర్ధారించి నివేదిక సమర్పించాల్సి ఉందన్నారు. ఈ రిట్ పిటిషన్లకు సంబంధించి మొత్తం 558 మంది దరఖాస్తుదారుల్లో 375 మంది ఇప్పటికే తమ ధ్రువీకరణ పత్రాలను కార్యాలయంలో సమర్పించారని, మిగిలిన 183 మంది దరఖాస్తుదారులు తమ వద్ద ఉన్న అసలు పట్టా ధ్రువపత్రాలతో పాటు సంబంధిత ఇతర డాక్యుమెంట్లు ఏవైనా ఉంటే 2026 సెప్టెంబర్ 18వ తేదీలోగా తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని తహసీల్దార్ సూచించారు. నిర్దేశిత గడువులోగా పత్రాలు సమర్పించని పక్షంలో, కార్యాలయంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ రికార్డులను ఆధారంగా చేసుకుని తదుపరి చర్యల నిమిత్తం జిల్లా కలెక్టర్ కి నివేదిక సమర్పించనున్నట్లు తహసీల్దార్ హరికృష్ణ స్పష్టం చేశారు.ద

## బిఆర్ఎస్‘బాకీ కార్డు’ల డ్రామాపై కాంగ్రెస్ విరుచుకుపాటు

### తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డ తర్వాత తొలి ముఖ్యమంత్రిగా దళితున్ని చేస్తానని చెప్పి మాట తప్పింది మీరు కాదా?

### ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల పొలం ఇస్తానన్నారు ఇచ్చారా? అప్పుడు గుర్తుకు రాలేదా బాకీ కార్డులు

### పదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలేవని నిలదీసిన పులి శివకుమార్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం)**



శాసనసభ వేదికగా ప్రజల సమస్యలు చర్చించకుండా నిత్యం కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు, అసూయ, ద్వేషం గుప్పించడమే పనిగా పెట్టుకున్న బిఆర్ఎస్ నాయకుల వైఖరిపై బాలానగర్ కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన మాజీ మంత్రులు, ప్రజాప్రతినిధులకు కనీస సహనం, ఓపిక లేకపోవడం శోచనీయమని పులి శివకుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై బిఆర్ఎస్ నేతలు “బాకీ కార్డులు” పంచుతూ తిరగడంపై ఘాటుగా స్పందించారు. పదేళ్ల తమ హయాంలో ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదని బాలానగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్ బిఆర్ఎస్ నాయకత్వాన్ని ప్రశ్నించారు.

**హామీల అమలుపై నిలదీత:**

దళిత ముఖ్యమంత్రి ఏరి?: దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి ఎన్నికల తర్వాత కెసిఆర్ పీఠమెక్కారని, అప్పుడు ఈ బాకీ కార్డు ఏమైందని నిలదీశారు. ఇది ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. మూడు ఎకరాల భూమి ఏది?: ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమి ఇస్తామన్న వాగ్దానం నిలబెట్టుకోనప్పుడు బిఆర్ఎస్ నాయకుల బాకీ కార్డు ఎందుకు బయటకు రాలేదని ఎండగట్టారు. పదేళ్ల సుదీర్ఘ పాలనలో ఒక్క కొత్త తెల్ల రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, అప్పుడు ప్రజలకు బిఆర్ఎస్ బాకీ పడలేదా అని మండిపడ్డారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించక పేదలు ఆస్పత్రుల్లో అల్లాడిపోయినప్పుడు బిఆర్ఎస్ బాకీ కార్డు ఏమైందని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా విమర్శలు పక్కన పెట్టి, పదేళ్ల తమ అధికారంలో ఎన్ని హామీలు పూర్తయ్యాయో ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రాజకీయ ప్రయోజనాల కోసం ద్వేషాన్ని చిమ్మడం మాని, తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వానికి సహకరించాలని బాలానగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్ కోరారు.

### అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా ఉల్లాస్ మేళాలో

# తెలంగాణ స్టాల్‌కు విశేష ప్రశంసలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం)**

అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీ లోని జవహర్ బాల్ భవన్ లో ఏర్పాటు చేసిన ఉల్లాస్ మేళా - నవ భారత సాక్షరతా కార్యక్రమం) లో తెలంగాణ రాష్ట్రం స్టాల్ విశేషంగా ఆకట్టుకుంది. అడిషనల్ సెక్రటరీ అర్చనా శర్మ అవస్తి తెలంగాణ రాష్ట్రం స్టాల్ ను సందర్శించి, తెలంగాణలో ఉల్లాస్ పనితీరు బాగా ఉన్నదని ప్రశంసించారు. తెలంగాణలోని లంబాడీ జానపద సంస్కృతి, స్థానిక గిరిజన సాక్షరతా కార్యకలాపాలను వీక్షించి, మహిళా వాలంటీర్లు నిర్వహిస్తున్న అక్షరాస్యత కార్యక్రమాలను అభినందించారు. సిఎన్ సి ఎల్ ప్రొఫెసర్ ఉషా శర్మ మాట్లాడుతూ, ఉన్నత విద్యా విద్యార్థులను సైతం ఉల్లాస్ వాలంటీర్స్ గా తీసుకొని వారి ద్వారా అక్షరాస్యత అభివృద్ధికి కృషి చేయమని తెలిపారు.

**సక్సెస్ స్టోరీ - రాజేశ్వరి అభినందన:**

కాశిపేట్ మండలంలోని లంబడీ తాండాకు చెందిన వాలంటీర్ రాజేశ్వరి 312 మంది గ్రామస్థులను అక్షరాస్యులుగా చేసినందుకు గాను, అదనంగా 32 మందికి ఉచిత వృత్తి శిక్షణ కార్యక్రమంలో భాగంగా కుట్టు శిక్షణ నేర్పించినందుకు ప్రత్యేకంగా అభినందిస్తూ సక్సెస్ స్టోరీగా ఇంటర్వ్యూ తీసుకోవడం జరిగింది.

**సాంస్కృతిక కార్యక్రమాలు:**

తదుపరి సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా లంబాడీ నృత్య ప్రదర్శన, బతుకమ్మ, బోనాలు, పోతురాజు ప్రదర్శన మొదలైనవాటిని డెప్యూటీ డైరెక్టర్ పురుషోత్తం గారి




ఆధ్వర్యంలో డి ఆర్ పి శాంఖరి, శైలజ, రాజేశ్వరి, కవిత, జ్యోతి, భూమమ్మ, రాజు, హరి లాల్ ప్రదర్శించారు. డెప్యూటీ డైరెక్టర్ జనరల్ మొహమ్మద్ నుమాన్ మాట్లాడుతూ, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్రానికి ఉల్లాస్ ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమని తెలిపారు. వివిధ రాష్ట్రాల సంస్కృతులు, సంప్రదాయాలు, విభిన్న పద్ధతులు ఈ మేళా ద్వారా వీక్షించడం వలన వారి పద్ధతులు, కార్యక్రమాలు మనం కూడా పాటించడం వలన అవుట్ పుట్ మెరుగు అవుతుందని తెలియజేశారు. రంగారెడ్డి జిల్లా డెప్యూటీ డైరెక్టర్ అనిత మాట్లాడుతూ... జాతీయ స్థాయిలో ఢిల్లీలో ఉల్లాస్ సంబరాలలో ఎన్నో రాష్ట్రాల సక్సెస్ స్టోరీలు విన్న తర్వాత ఏర్పడిన ఉత్సాహంతో తెలంగాణ టీం ఉల్లాస్ కార్యక్రమంలో మరింత ఉత్సాహంగా పాల్గొంటుందని తెలిపారు.




## ఇ-టెక్నో పాఠశాలలో తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్, 9 (ప్రభాత ఉదయం):**

స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ భాషా దినోత్సవ వేడుకల్లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు తెలంగాణ భాష, యాసకు ప్రత్యేకమైన ఔన్నత్యం, విశిష్టమైన గుర్తింపు ఉందని అల్ఫోర్స్ పాఠశాల నిర్వాహకులు డా. వి. వనజా నరేందర్ రెడ్డి తెలంగాణ భాష, యాస ద్వారానే ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సందేశాన్ని ప్రజల్లోకి కాళోజి నారాయణరావు స్ఫూర్తితో ఎంతో ప్రభావవంతంగా తీసుకెళ్లగలిగామని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ భాషలోని సరళత, సహజత్వం, సూటిదనం, ఆత్మీయత ప్రజలను ఉద్యమంతో అనుసంధానించడంలో, వారిని ఏకతాటిపైకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. తెలంగాణ యాస, భాషలోని ప్రత్యేకత ఎంతోమందిని ఆకట్టుకోవడంతో పాటు ప్రేరణనిచ్చిందని, నేటికీ తెలంగాణ యాస తనదైన ప్రత్యేకతతో ప్రజల మనసులను ఆకట్టుకుంటోందని ఆయన అన్నారు. తెలంగాణ భాష కేవలం ఒక ప్రాంతీయ భాషా రూపం మాత్రమే కాదని, అది తెలంగాణ ప్రజల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, భావోద్వేగాలకు ప్రతిబింబం అని వివరించారు. వేడుకలలో భాగంగా తెలుగు భాష ఔన్నత్యాన్ని అన్ని విధాలుగా పరిరక్షిస్తున్న తెలుగు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు



### సెప్టెంబర్ 22, 23 తేదీలలో

## ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం):**

సెప్టెంబర్ 22, 23 తేదీలలో పటాన్ చెరు కేంద్రంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో వేడుకల ఏర్పాట్లపై ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 22న ప్రభుత్వ ఉపాధ్యాయులకు, 23న ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు.. పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులందరూ హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంఈఓ లు నాగేశ్వర రావు నాయక్, సుధాకర్, విజయ్ కుమార్, పౌలిన, భాస్కర్, రామచంద్రపురం జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ రాథోడ్, ప్రైవేట్ పాఠశాల ప్రతినిధులు తేజ, ప్రభాకర్ రెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



### ప్రజా సమస్యలను

## సత్వరమే పరిష్కరించాలి

**వన్ డే... వన్ వార్డు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వి.చంద్రారెడ్డి**

**పటాన్ చెరు, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం)**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బొల్లారం డివిజన్‌లో ఏర్పాటు చేసిన 'వన్ డే... వన్ వార్డు' కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వి.చంద్రారెడ్డి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్య సమస్యలపై తక్షణమే స్పందించాలని ఆమెను కోరారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ ప్రజల ఇబ్బందులను తొలగించాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి ప్రతిమలను డివిజన్ అధికారులు ప్రజలకు అందజేశారు. రసాయన రంగులతో తయారు చేసిన గణపతులకు బదులు ఈకో-ఫ్రెండ్లీ మట్టి గణపతులను పూజించి ప్రకృతిని కాపాడాలని పిలుపునిచ్చారు. వినాయక చవితిని పర్యావరణ హితంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ నర్సింలు,పారిశ్రామిక వేత్తలు ఆనంద్ రావు, రాయుడు, మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, వెంకటయ్య, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, సురేష్, నవీన్‌లతో పాటు ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.





## మహిళ ప్రజా ప్రతినిధుల బదులు భర్తలు, కుమారులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం)**

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని చెబుతున్నప్పటికీ భర్తల పెత్తనమే కనిపిస్తోంది. గద్వాల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. గద్వాల మండలంలోని 28 గ్రామాలకు గాను 16 మహిళ, 12 పురుష సర్పంచ్ లు ఉన్నారు. బీరెల్లి, పరమాల, రేకుల పల్లి, గోనుపాడు గ్రామల మహిళ సర్పంచ్‌ల బదులు వారి భర్తలు, కుమారులు సమావేశానికి హాజరయ్యారు. మహిళా సర్పంచుల స్థానంలో భర్తలు హాజరవుతున్నా అధికారులు ప్రశ్నించడం లేదు. దీనిపై ఎంపీడీవో ప్రశ్నించగా.. ఎన్నికైన ప్రజాప్రతినిధులు మాత్రమే సమావేశ హాలులోకి రావాలని.. వారి బంధువులకు అనుమతి లేదని.. ఇకపై జరిగే మండల పరిషత్ సమావేశాలకు ఇతరులు రాకుండా చర్యలు తీసుకుంటానని చెప్పారు



## బొల్లారం ప్రజా సమస్యలపై సైబరాబాద్ మున్సిపల్ కమీషనర్‌కు ఆనంద్ కృష్ణారెడ్డి వినతిపత్రం

**పటాన్ చెరు, సెప్టెంబర్ 9 (ప్రభాత ఉదయం)**

బొల్లారం 272 డివిజన్ పరిధిలోని తీవ్రమైన ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ జి. సృజనకు బిజెపి పట్టణ అధ్యక్షుడు కె.జె.ఆర్. ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో కేబిఆర్ కాలనీ, గాంధీనగర్, బాలాజీనగర్ తదితర ప్రాంతాల్లోని సుమారు 5,000 ఇళ్లకు హౌస్ నంబర్ బదిలీ (మ్యూటేషన్), వీధి దీపాలు సరిగ్గా పనిచేయడం, పారిశుధ్యం, పెండింగ్ రోడ్ల నిర్మాణం, ప్రభుత్వ మార్కెట్ యార్డ్ ఏర్పాటు, సిసి కెమెరాలు, కమ్యూనిటీ హాల్, మాధవాని కుంట రక్షణ, వైకుంఠ ధామంలో ఉచిత అంత్యక్రియలు, ఆటో స్టాండ్, పోస్ట్ ఆఫీస్ స్థలం, ఈఎస్ఐ పరిధి మార్పు, రూ.5కే అన్నపూర్ణ భోజనం, గంజాయి-డ్రగ్స్ నిర్మూలన, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలు ప్రస్తావించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన కమిషనర్ సృజన సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిశీలించి మౌలిక సదుపాయాలు, సంక్షేమ ఫలాలు త్వరలోనే అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.




### బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

## కలెక్టరేట్‌లో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం)**

తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలను బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి హాజరై కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ, కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల జీవన విధానం, వారి కష్టాలు, ఆకాంక్షలను తన రచనల ద్వారా ప్రపంచానికి చాటిన ప్రజాకవి అని అన్నారు. తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం కాళోజీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తినిస్తాయని, కాళోజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి మాట్లాడుతూ, తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ జయంతిని నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. తెలంగాణ మాండలిక భాషకు, ప్రజల యాసకు కాళోజీ విశిష్టమైన గుర్తింపు తీసుకువచ్చారని తెలిపారు. సమాజంలోని అసమానతలు,అన్యాయాలపై తన రచనల ద్వారా ప్రశ్నించిన కాళోజీ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తెలుగు భాషను, తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ శాఖ అధికారి కేష రామ్, కలెక్టరేట్ ఏ.ఓ సునిల్, సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి ఎంఈఓ సస్పెన్షన్

**విధుల్లో నిర్లక్ష్యంతో చర్యలు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9(ప్రభాత ఉదయం)**

విధుల్లో నిర్లక్ష్యం వహించిన వడ్డేపల్లి మండల విద్యాధికారిపై విచారణ అనంతరం ఎంఈఓ నరసింహులను సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. వడ్డేపల్లి మండలంలోని విజ్ఞాన్ కాన్సెప్ట్ స్కూలు అనధికారికంగా నిర్వహిస్తుండడంతో గతంలోనే గుర్తింపును రద్దు చేశామని ఈ నేపథ్యంలో పాఠశాలకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకోవడంలో, ప్రభుత్వానికి తప్పనిసరిగా సమర్పించాల్సిన క్లోజర్ రిపోర్టును సమర్పించడంలో సంబంధిత ఎంఈఓ విఫలమైనట్లు ఇటీవల గుర్తించామన్నారు. దాంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్ సంబంధిత పాఠశాలపై విచారణ చేశారన్నారు. ఇందులో ఎంఈఓ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు నివేదిక రావడంతో సస్పెండ్ చేసినట్లు డీఈఓ పేర్కొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608